RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

సంపుటి - 01 సంచిక - 305 పేజీలు - 04 వెల - 05/-

ఆదివారం 14 జూలై 2024

# పేదరికం లేని సమాజం నా జీవిత లక్ష్యం.!




-సంపద సృష్టి ద్వారా సంక్షేమం అందుతుంది... ప్రజల జీవితాలు మారుతాయి.

-కూటమి గెలుపుతో ప్రజల్లో అంశాంతి పోయి...ప్రశాంతంగా, సంతోషంగా కనిపిస్తున్నారు.

-రాష్ట్రంలో అభివృద్ధి పనులు ఇంకా మొదలు పెట్టక ముందే ప్రజల్లో నమ్మకం మొదలైంది.

-ధార్మిక, ఆధ్యాత్మిక సంస్థలతోనే ప్రజలకు స్వాంతన.

-హరే కృష్ణ మూవ్మెంట్, అక్షయ పాత్ర చేస్తున్న ఆధ్యాత్మిక సేవను అభినందిస్తున్నా.

-అక్షయ పాత్ర ద్వారా మళ్లీ రాష్ట్రంలో అన్నా క్యాంటీన్ లు ప్రారంభిస్తాం.

-కొలనుకొండ గోకుల క్షేత్రంలో వెంకటేశ్వర ఆలయంలో అనంత శేష స్థాపన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు నాయుడు.

## నేతన్నల బతుకులో మరణశాసనం రాసిన జగన్.!

-రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత.

-నేతన్న నేస్తం అక్రమ లబ్దిదారుల జాబితాలు త్వరలో వెల్లడి.



ఆంధ్ర ప్రగతి కృష్ణాజిల్లా జూలై 13:
నేతన్న నేస్తం ద్వారా అక్రమంగా లబ్ది పొందిన వైసిపి కార్యకర్తల జాబితాలను త్వరలో బయటపెడతామని చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత అన్నారు. ఎనభైవేలకు పైగా ఉన్న నేతన్న నేస్తం జాబితాలో దాదాపు 36వేల మంది వైసిపి నాయకులే అని ప్రాధమిక విచారణలో స్పష్టం అయ్యిందన్నారు. శనివారం మంత్రి కృష్ణా జిల్లాలోని పోలవరం, కప్పలదొడ్డి, పెడనలలో చేనేత కార్మికులు, ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి క్షేత్ర స్ధాయిలో పర్యటించి వారి కష్ట నష్టాలను తెలుసుకునే ప్రయత్నం చేసి, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా సవిత మీడియాతో మాట్లాడుతూ చేనేత కార్మికుల జీవితాలలో జగన్ మరణ శాసనం రాశారని విమర్శించారు. చేనేత మగ్గాలకు 200, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అన్ని వాగ్దానాలను త్వరలో అమలు చేస్తామన్నారు. చేనేత ఉత్పత్తులపై విధించే 5శాతం జిఎస్‌టిపై కూడా కేంద్రంతో చర్చించటం జరిగిందని, త్వరలోనే ఆ సమస్య కూడా పరిష్కారం అవుతుందన్నారు. నేత కార్మికుల సమస్యలను దూరం చేసి వారి బతుకుల్లో గత ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పెద్ద ఎత్తున ప్రదర్శనలను నిర్వహించటం ద్వారా చేనేత ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ ను కల్పిస్తామని సవిత స్పష్టం చేసారు. నేతన్నలు సామాజిక, ఆర్థిక అభివృద్ధి సాధించి మెరుగైన వేతనాలు పొందడానికి అనుగుణంగా కార్యాచరణ అమలు చేస్తామన్నారు. అధునిక డిజైన్లను ఉత్పత్తి చేయగలిగేలా పురాతన మగ్గాలను ఆధునికీకరించేందుకు అవసరమైన ప్రణాళికను సిద్దం చేయాలని ఈ సందర్భంగా అధికారులను అదేశించారు. చేనేత రంగాన్ని స్థిరీకరించి, లాభసాటి రంగంగా మార్చాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు ధ్యేయమన్నారు. గత ప్రభుత్వంలో చేనేత మంత్రిగా పనిచేసిన రోజా చేనేత ఉత్పత్తులకు ఆర్డర్లు తీసుకుని పవర్‌లూమ్ క్లాత్‌ను సరఫరా చేసారని, దీనిపై లోతైన విచారణకు ఆదేశించామన్నారు. మాస్టర్ వీవర్స్ తమ సేవలను నూతన సంఘాల స్ధాపనకు విస్తరించాలని మంత్రి వారిని ప్రత్యేకంగా కోరారు. ఈ సందర్భంగా నేత కార్మిక సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ చేనేత కార్మికుల కోసం తెలుగు దేశం ప్రభుత్వం 2014-19లో అమలు చేసిన అన్ని సంక్షేమ పథకాలను తిరిగి అమలు చేయాలని మంత్రి సవితను అభ్యర్థించారు. అప్పట్లో అయా పథకాలకు సంబంధించి పెండింగ్ లో ఉన్న 104 కోట్లను విడుదల చేయాలని అభ్యర్థించారు. పాత బకాయిలలో దాదాపు 35 కోట్లు కృష్ణ జిల్లాకు చెందిన సొసైటీలవి ఉన్నాయని మంత్రికి వివరించారు. నూలుపై సబ్సిడీ, పావలా వడ్డీ, మార్కెటింగ్ ఇన్సెంటివ్ పథకాలను తిరిగి ప్రవేశ పెట్టాలని కోరారు. అన్ని సమస్యల పట్ల సానుకూలంగా మంత్రి స్పందించారు. ఈ పర్యటనలో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, చేనేత జౌళి శాఖ ఇన్ చార్జి సంచాలకులు ప్రభాకర్, ఆప్కో ఎండి పావన మూర్తి, సంయిక్త సంచాలకులు కన్నబాబు, ఆప్కో జిఎం తనూజా రాణి, బిసి కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ బొడ్డు వేణుగోపాల రావు, తెలుగుదేశం నాయకులు కట్టా మునేశ్వరరావు, వీరంకి గురుమూర్తి, పోతన లక్ష్మి నరసింహ స్వామి, పోతన స్వామినాయిడు, సజ్జా నాగేశ్వరావు, బళ్ల గంగాధరరావు, పుప్పాల రామాంజనేయిలు, తదితరులు పాల్గొన్నారు.

## నాయకుల కాళ్లకు దండం పెట్టే సంస్కృతి వీడండి : సీఎం చంద్రబాబు.!



ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 13:
నాయకుల కాళ్లకు దండం పెట్టే సంస్కృతి పోవాలి. ఇకపై ఎవరైనా తన కాళ్లకు దండం పెడితే, తాను వారి కాళ్లకు నమస్కరిస్తానని సీఎం చంద్రబాబు అన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్?లో మీడియాతో చంద్రబాబు నేతలతో సమావేశమయ్యారు.
రాష్ట్రంలో నాయకుల కాళ్లకు దండం పెట్టే సంస్కృతి పోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఇక నుంచి ఎవరైనా తన కాళ్లకు దండం పెడితే, తానూ వారి కాళ్లకు దండం పెడతానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఇవాల్టి నుంచి నా కాళ్లకు దండం పెట్టే విధానానికి ఫుల్‌స్టాప్ పెట్టాలని సీఎం వెల్లడించారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్?లో మీడియా చిట్‌చాట్‌లో ఈ కొత్త నిర్ణయం తీసుకున్నట్లు చంద్రబాబు తెలిపారు.
తల్లిదండ్రులు, భగవంతుడు కాళ్లకే ఎవరైనా నమస్కారం పెట్టాలి తప్ప నాయకులకు కాదని చంద్రబాబు స్పష్టం చేశారు. నాయకుల కాళ్లకు నమస్కరించి ఎవ్వరూ తమ గౌరవాన్ని తగించుకోవద్దని ఆయన సూచించారు. రాష్ట్రంలో నాయకుల కాళ్లకు ప్రజలు, పార్టీ శ్రేణులు దండం పెట్టకూడదనే విధానాన్ని తన నుంచే ప్రారంభిస్తున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. అనంతరం కార్యకర్తలు, ప్రజల నుంచి చంద్రబాబు వినతులు స్వీకరించారు.

## తల్లికి వందనం పై వైసీపీ విమర్శలకు షర్మిల కౌంటర్..!



ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 13:
ఏపీలో తాజా సార్వత్రిక ఎన్నికల ఫలితాల తర్వాత వైసీపీ కుదేలవడంతో ఆ స్థానాన్ని భర్తీ చేసేందుకు రంగంలోకి దిగిన పీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల.. కూటమి ప్రభుత్వంతో పాటు జగన్ పార్టీని కూడా టార్గెట్ చేస్తున్నారు.ఇందులో భాగంగా ప్రభుత్వం తీసుకొచ్చిన తల్లికి వందనం పథకంపై వైసీపీ పత్రిక సాక్షిలో వచ్చిన కథనాన్ని కోట్ చేస్తూ ప్రభుత్వాన్ని టార్గెట్ చేశారు. దీనిపై ప్రభుత్వం స్పందించి వివరణ ఇవ్వడంతో టీడీపీ-కాంగ్రెస్ బంధమంటూ వైసీపీ విమర్శలకు దిగింది. దీంతో షర్మిల ఘాటు కౌంటర్ ఇచ్చారు.వైసీపీ విమర్శలపై స్పందించిన వైఎస్ షర్మిల.. పచ్చ కామర్లోడికి లోకం అంతా పచ్చగా కనిపిస్తుందనే సామెతలా ఆ పార్టీ తీరు ఉందన్నారు. సాక్షి పత్రికలో తల్లికి వందనం ఉత్తర్వులపై వచ్చిన వార్తకు చంద్రబాబు సమాధానం చెప్పాలని అడిగితే ...

మిగతాది 2లో...

## తల్లికి వందనం పై అసత్య ప్రచారాలు మానుకోవాలి.!

-విదివిధానాలు రూపొందించక ముందే తల్లికి వందనం మంగళం అంటూ ప్రచారం చేయడం దుర్మార్గం.

-అమ్మఒడి పేరుతో అమ్మలను మోసం చేశారు%% అందులో కోతలు పెట్టారు. వైసీపీ అసత్య ప్రచారాలు మానుకోకుంటే... ఈ సారి సింగిల్ డిజిట్ కు రావడం ఖాయం.!

-మంత్రి నిమ్మల రామానాయుడు సంచలన వ్యాఖ్యలు.



ఆంధ్ర ప్రగతి అమరావతి జులై13:
వైసీపీ, పార్టీ అసత్య ప్రచారం, తప్పుడు రాతలు మానుకోకుంటే ఈసారి జగన్ రెడ్డి పార్టీకి డబుల్ డిజిట్ కూడా రాదని ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఎద్దేవా చేశారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. విదివిధానాలు రూపొందించకముందే తల్లికి వందనంపై విష ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. మాట ఇచ్చి మాట తప్పి మడమ తిప్పే వ్యక్తి జగన్ రెడ్డేనని విమర్శించారు. ఇచ్చిన మాట కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంటుందన్నారు. ప్రతి బిడ్డకు తల్లికి వందనం వర్తింపచేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటల్లో...
అబద్దాలు, అసత్యాలతో అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారు. అబద్దాలకు, అసత్యాలకు పేటెంట్ గా వైసీపీ మారింది. ప్రజలు ఇచ్చిన గుణపాఠంతో బుద్ధి తెచ్చుకోకుండా అదే అబద్దాలతో విష ప్రచారం చేస్తున్నారు. ప్రజలు నడ్డి విరిచినా వైసీపీ, సాక్షిలు అబద్ధాలను ప్రచారం చేయడం దురదృష్టకరం. అధికారంలోకి వచ్చిన 30 రోజుల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ ఒక్కొక్క పథకం అమలు చేస్తుంటే.. ప్రజల నుండి పెద్దఎత్తున ఎన్డీఏ ప్రభుత్వానికి వస్తున్న స్పందనను చూసి ఓర్వలేక వైసీపీ విష ప్రచారం చేస్తోంది. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని తెచ్చుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటు పరం అవుతుందని.. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు దానికి అంగీకరించారని వక్రబాష్యాలు చెబుతూ.. అబద్దాలు రాయడం దుర్మార్గం. కేంద్ర మంత్రి ప్రకటనలో వైసీపీ అబద్ధప్రచారం విష ప్రచారం అని తేలిపోయింది.

# తల్లికి వందనం పై వైసీపీ విమర్శలకు షర్మిల కౌంటర్..!

(మొదటి పేజీ తరువాయి)

బాబుకి కాంగ్రెస్ తోక పార్టీ అని ముడి పెట్టడం మీ అవగాహన రాహిత్యానికి నిదర్శనమంటూ షర్మిల పేర్కొన్నారు. వైసీపీ నేతలకు కళ్ళుండి, వినడానికి చెవులు ఉండి, విజ్ఞత కలిగిన వాళ్ళే అయితే... తాము చెప్పింది ఏంటో ఒకటికి పది సార్లు వినాలన్నారు.తల్లికి వందనం జీవో 29పై క్లారిటీ లేదని, సాక్షి రాసిన వార్తకి వివరణ ఇవ్వాలని, ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ పథకం వర్తింప జేయాలని డిమాండ్ చేస్తే .. కూటమి ప్రభుత్వానికి కొమ్ము గాసినట్లు ఎలా అవుతుందని షర్మిల ప్రశ్నించారు. తాము నిన్న ప్రెస్ మీట్ పెట్టి నిలదీశాం కాబట్టే 24 గంటలు దాటకుండా సర్కారు ప్రజలకు వివరణ ఇచ్చుకుందన్నారు. ప్రతిపక్షంగా తల్లుల పక్షాన తాము నిలబడితే కాంగ్రెస్ బాబుకి తోక పార్టీ ఎలా అవుతుందని నిలదీశారు.2019 ఎన్నికల కంటే ముందు జగన్ గారు ఇంట్లో ఇద్దరు బిడ్డలకు ఇస్తామని చెప్పలేదా అని వైసీపీని షర్మిల ప్రశ్నించారు. ఆ ముక్క పట్టుకొని తాను రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేయలేదా అని అడిగారు. అది మీరు నిలబెట్టుకున్నారా? నిలువునా మోసం చేశారా అని అడిగారు. అది ప్రజలు మీకిచ్చిన తీర్పే చెప్తోందన్నారు. ఆ రోజు తన చేత ఊరూరా, ప్రతిచోటా ప్రచారం చేయించడం నిజం కాదా అని నిలదీశారు.తాను వైసీపీ కోసం బై బై బాబు కాంపెయిన్ చేయడం ఎంత నిజమో అమ్మ ఒడి కింద ఇద్దరు బిడ్డలకు 15 వేల రూపాయిలు చొప్పున, ప్రతి తల్లికి ఇస్తాం అని ప్రచారం చేయడం కూడా అంతే నిజమన్నారు. మరి మీకు 15 వేలు ప్రతిబిడ్డకు ఇచ్చే ఉద్దేశమే లేకపోతే తన చేత ఎందుకు అలా ప్రచారం చేయించారని వైసీపీ నేతల్ని ప్రశ్నించారు. మీరు కూడా ఎందుకు కాంపెయిన్ చేశారన్నారు. సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తాం అని, జలయజ్ఞం పూర్తి చేస్తాం అని, ప్రత్యేక హోదా సాధిస్తాం అని ఎందుకు కాంపెయిన్ చేయించారని అడిగారు. మీరు కూడా ఎందుకు కాంపెయిన్ చేశారు? బహిరంగ చర్చకు మీరు సిద్ధమా అని షర్మిల సవాల్ విసిరారు.

# చిన్నారి స్రవంతి కేసులో సంచలన విషయాలు వెలుగులోకి ?



ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు జులై 13: ముచ్చుమర్రి బాలిక కేసు రోజుకో కొత్త మలుపు తీసుకుంటుంది. సినిమాని మించిన ట్విస్టులు నెలకొంటున్నాయి. అమ్మాయి మిస్ అయ్యింది అనుకుంటే ముగ్గురు మైనర్ బాలురు అత్యాచారం చేసి హత్య చేశారని చెప్పారు.హత్య అనంతరం బాలికను ముచ్చుమర్రి సమీపంలోని నదిలో పడేశామని చెప్పారు. వీళ్ళ మాటలు నమ్మి పోలీసులు నాలుగు రోజుల పాటు కాలువలో వెతుకుతూనే ఉన్నారు. ఎక్కడా కూడా కనిపించలేదు. మళ్ళీ ముగ్గురు మైనర్ బాలురిని విచారించగా నదిలో పడేయలేదు పూడ్చిపెట్టామని చెప్పారు. పగిద్యాల సమాధి, ముచ్చుమర్రి సమాధి వద్ద మొత్తం వెతికారు. బాలిక మృతదేహం కనిపించలేదు సరికదా కనీసం ఆ ఆనవాళ్లు కూడా కనిపించలేదు. దీంతో పోలీసులకు ఆ ముగ్గురు బాలురు అబద్ధం చెప్తున్నారేమో అని.. వాళ్ళని తప్పుదోవ పట్టిస్తున్నారన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇప్పుడు కొత్తగా బాలికపై క్షుద్రపూజలు చేశారన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు స్థానికులు. పలు మీడియాల్లో దీనికి సంబంధించి కథనాలు కూడా వస్తున్నాయి. బాలికను హత్య చేసిన స్థలంలో క్షుద్రపూజల ఆనవాళ్లు కనిపించాయని.. హత్య వెనుక క్షుద్రపూజలు ఉన్నాయన్న అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. హత్య జరిగిన ప్రదేశంలో మట్టి బొమ్మ, నిమ్మకాయలు ఉన్నాయి. క్షుద్రపూజలు చేసి బాలికను నరబలి ఇచ్చారా అన్న సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. అత్యాచారం చేయకుండా బాలురుతో అబద్ధం చెప్పిస్తున్నారా? దీని వెనుక పెద్దల హస్తం ఉందా? పిల్లలకంటే జువైనల్ కేసు కింద శిక్ష పడదు కాబట్టి అడ్వాంటేజ్ తీసుకుని వాళ్ళని ఈ కేసులో భాగం చేశారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బాలిక హత్య వెనుక క్షుద్రపూజలు జరిగాయన్న అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. పలు మీడియాల్లో కూడా కథనాలు వస్తున్నాయి. అయితే ఏది నిజం అనేది పోలీసులు నిర్ధారిస్తేనే గానీ తెలియదు. కథనాలు, ఊహాగానాలు అనేవి నిజం అవ్వచ్చు, అబద్ధం అవ్వచ్చు. కానీ ఖచ్చితంగా నిజం అని నిర్ధారించడానికి లేదు. ఈ విషయంలో పోలీసులు వీలైనంత త్వరగా కేసుని ఛేధిస్తే అసలు నిజాలు బయటపడతాయి. పోలీసులు కూడా కేసును సీరియస్ గానే తీసుకున్నారు. ఈ విషయంలో అందరూ పోలీసులకు సహకరించాలి. నిందిత బాలురు బాలికను నదిలో పడేశారా? పూడ్చి పెట్టారా? నరబలిలి ఇచ్చారా? లేక మృతదేహాన్ని దొరక్కుండా వేరే చోటకు తరలించారా? లాంటి ప్రశ్నలకు త్వరలోనే సమాధానాలు దొరుకుతాయి. అప్పటి వరకూ కేసుని గందరగోళానికి గురి చేయకుండా పోలీసులు చెప్పే సమాచారాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలి.

# పేదరికం లేని సమాజం నా జీవిత లక్ష్యం.!

ఆంధ్ర ప్రగతి అమరావతి/కొలనుకొండ జులై 13: ధర్మాన్ని కాపాడటానికి విశ్వాసాన్ని కలిగించే ధార్మిక సంస్థలు ఉండటం అందరి అదృష్టమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ ప్రపంచాన్ని ముందుకు నడిపించేంది కేవలం నమ్మకమేనని, మనకు తెలియని ఏకైక శక్తి దేవుడేనని అన్నారు. తాడేపల్లి సమీపంలోని కొలనుకొండలో హరేకృష్ణ గోకుల క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ అనంత శేషస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు ఆలయ నిర్వాహకులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..."ఏ కార్యక్రమాన్నైనా సజావుగా చేయగలుగుతామన్న నమ్మకాన్ని హరేకృష్ణ మూవ్ మెంట్ మనకు కలిగిస్తుంది. హరేకృష్ణ గోకుల్ కృష్ణ క్షేత్రాలు దేశంలో 20 ఉన్నాయి...ప్రపంచంలో 5 ఉన్నాయి. హరేకృష్ణ మూవ్ మెంట్ తో పోటీపడి ఇస్కాన్ కూడా కార్యక్రమాలు చేస్తోంది. మధుపండిత్ దాస అనుకున్నది సాధిస్తారు. నమ్మిన సిద్ధాంతం కోసం కష్టపడతారు. సత్యగౌర చంద్రదాస్ కూడా ఐఐటీలో చదివారు. హరేకృష్ణ మూవ్ మెంట్ లో ఐఐటీలో చదివిన వారు 50 మంది ఉన్నారు. ఇస్కాన్ లో కూడా ఐఐటీలో గ్రాడ్యుయేషన్ పొందిన వారున్నారు. మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడటానికి జీవితాలు త్యాగాలు చేశారు. హరేకృష్ణ గోకుల క్షేత్రంలో వెంకటేశ్వరస్వామి దేవాలయం ప్రతిష్టాత్మక నిర్మాణం జరుగుతోంది. 216 అడుగల ఎత్తున్న ప్రధాన గోపురంతో వెంకటేశ్వరస్వామి, రాధాకృష్ణ దేవాలయం నిర్మిస్తున్నారు. ఇది ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా మారుతుంది" అని సీఎం చంద్రబాబు అన్నారు.

"ఏ మతానికి సంబంధించిన ప్రార్థనాలయాలైనా ఈ భూమిపై లేకపోతే జైళ్లు చాలవు. నేరాలు, ఘోరాలు ఎన్నో జరిగేవి. సైంటిస్టులు, డాక్టర్లు, పారిశ్రామిక వేత్తలు, న్యాయ వ్యవస్థ...ఇలా అందరూ తమ విధులు ప్రారంభించడానికి ముందు రెండు నిమిషాల పాటు దేవున్ని ప్రార్థిస్తారు. ఇస్రో శాస్త్రవేత్తలు కూడా దేవుడికి ప్రార్థనలు చేశాకే రాకెట్లు నింగిలోకి పంపుతారు. హరేకృష్ణ మూవ్ మెంట్ దేవుని సేవ మాత్రమే కాకుండా మానవ సేవ కూడా చేస్తోంది. యూపీలో వంద ఎకరాల్లో 700 అడుగుల కృష్ణుడు దేవాలయాన్ని ఏర్పాటు చేశారు. కొలనుకొండలో 6.5 ఎకరాల్లో ఇక్కడ దేవాలయాన్ని నిర్మిస్తున్నారు. నేను సాంకేతిక పరిజ్ఞానానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాను. 25 ఏళ్లకు ము%శీ%దు ఐటీని ప్రమోట్ చేస్తే అన్ని దేశాలకు మన దేశానికి చెందిన వారు వెళ్లారు...వారిలో 30 వాతం మంది తెలుగు వారు ఉన్నారు. నేను ఎప్పుడూ వెంకటేశ్వర స్వామినే నమ్ముతాను. మా కుటుంబ ఆరాధ్య దైవం వెంకటేశ్వరస్వామి. ప్రతి రోజు రెండు నిమిషాలు దేవున్ని తలుచుకుంటా. 2003లో తిరుపతిలో 23 క్లేమోర్ మైన్స్ పేలినప్పుడు నాకు ప్రాణభిక్ష పెట్టింది వెంకటేశ్వరస్వామే. మరింత శక్తి, సామర్థ్యాన్ని ఇవ్వాలని, దేశంలో తెలుగువారు నెంబర్ వన్ జాతిగా ఉండేలా దీవించాలని కోరుకుంటా. పేదరికం లేని సమాజం మనందరి బాధ్యత కావాలి." అని సీఎం పిలుపునిచ్చారు.

"అక్షయపాత్ర యాజమాన్యాన్ని కూడా మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. మధుపండిత్ దాస్ నేతృత్వంలో అక్షయపాత్రను విజయవంతంగా నడిపిస్తున్నారు. శ్రీకృష్ణుడి ఆలయం ఉన్న 10 కి.మీ పరిధిలో ఎవరూ ఆకలితో ఉండకూడదన్న ఆలోచనతో లాలా ప్రభుపాద స్ఫూర్తితో అక్షయపాత్రను ప్రారంభించారు. 23 ఏళ్లలో 400 కోట్లమందికి భోజనం పెట్టారు. వివిధ రాష్ట్రాల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశుభ్రంగా, నాణ్యతతో అందిస్తున్నారు. 22 లక్షల మందికి ప్రతి రోజూ అక్షయపాత్ర ద్వారా ఆహారం అందిస్తున్నారు. కృష్ణాపుష్కరాల సమయంలో 3 లక్షల మందికి భోజనం అందించారు. అన్నా క్యాంటీన్ కు భోజన సరఫరా కూడా గతంలో అక్షయపాత్రకే అప్పగించాను. భోజన నాణ్యతలో ఒక్క చిన్న ఫిర్యాదు లేకుండా అన్న క్యాంటీన్లకు ఆహారం సరఫరా చేశారు. 203 అన్న క్యాంటీన్లు నాడు నిర్వహించాం. కానీ గడిచిన ప్రభుత్వం అన్న క్యాంటీన్లను మూసేసింది. త్వరలోనే అన్న క్యాంటీన్లు పున:ప్రారంభిస్తాం. ఎన్టీఆర్ తిరుపతిలో అన్నదానం ప్రారంభించారు. దాతలకు దేశంలో కొదవలేదు..నమ్మకం అనే వ్యవస్థ ఉండాలి. అక్షయపాత్ర ఆధునిక వసతులతో కిచెన్ ను నడిపిస్తోంది. ప్రజల నమ్మకం, భగవంతుడు ఆశీస్సులు హరేకృష్ణ గోకులం వారికి తప్పకుండా ఉంటాయి. పెనుకొండలో లక్ష్మీనరసింహా స్వామి 108 అడుగుల విగ్రహాన్ని ఏకశిలా రూపంలో ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చారు..దానికి కూడా గత ప్రభుత్వం అడ్డుపడింది. మంచికి వచ్చే ఐదేళ్లు స్పీడ్ బ్రేకర్లు ఉండవు..మంచి చేసే వారికి సహకరిస్తాం. ప్రపచంలో ఎక్కడా లేని కుటుంబ వ్యవస్థ మన దేశంలో ఉంది. కుటుంబ వ్యవస్థ మనకు అన్ని విధాలా అండగా, రక్షణగా ఉంటుంది. తరతరాలుగా వస్తున్న వారసత్వాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. హరేకృష్ణ గోకులం, ఇస్కాన్ కు మా ప్రభుత్వం పూర్తిగా అండగా ఉండి, సహకరిస్తుంది." అని సీఎం చంద్రబాబు అన్నారు.

# విద్య, వైద్య ఆరోగ్యానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పెద్దపీట.!

### -పేదలకు మెరుగైన వైద్యం అందించడం మా ప్రభుత్వ ద్యేయం.
### -వైసీపీ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదు.
### -రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి.

ఆంధ్ర ప్రగతి ప్రకాశం జిల్లా జూలై 13: విద్య, వైద్యం ఆరోగ్యానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శనివారం నాడు ప్రకాశం జిల్లా పొదిలిలో ప్రాంతీయ వైద్యశాలను మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా..ఆస్పత్రి గోడలపై నాటి ముఖ్యమంత్రి జగన్ ఫోటోలు ఉండడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారినా ప్రభుత్వ భవనాలపై నాటి ముఖ్యమంత్రి ఫోటోలు ఉండటం ఏంటని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆస్పత్రిలో రికార్డులు పరిశీలించి, ఆస్పత్రిలో అందుతున్న వైద్యంపై మంత్రి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అన్ని రకాల



వైద్యులు ఉన్నా వైద్యం చేయకుండా రోగులను బయట ఆసుపత్రులకు పంపిస్తున్నారని రోగులు, స్థానిక ప్రజలు మంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలను ఏదో ఉద్ధరించామంటూ గత ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని, అందుకు ఈ ఆసుపత్రిలో పరిస్థితిలే నిదర్శనం అన్నారు. ఆస్పత్రిలో రోగులకు సరిపడా పరికరాలు అందుబాటులో లేవన్నారు రక్త నిల్వ కేంద్రం ఉన్నా రోగులకు ఉపయోగపడం లేదన్నారు. త్వరలోనే ఆసుపత్రికి కావలసిన పరికరాలు అందుబాటులోకి తెస్తామని రక్తనిల్వ కేంద్రం కూడా ఏర్పాటు చేస్తామని మంత్రి అన్నారు. తమ ప్రభుత్వం విద్యా, వైద్య ఆరోగ్యానికి పెద్ద పెద్ద వేస్తుందని, ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే తమ లక్ష్యమన్నారు. వైసిపి హయాంలో మాదిరి ఉద్యోగులు నిర్లక్ష్యంగా ఉంటే సహించేది లేదని, ఉద్యోగులతో మా ప్రభుత్వం ఫ్రెండ్లీగా ఉంటుందని ఉద్యోగులు కష్టపడి పనిచేసే ప్రభుత్వానికి మంచి పేరు రావాలని మంత్రి సూచించారు.

# తల్లికి వందనం పై అసత్య ప్రచారాలు మానుకోవాలి.!

రూ. 7000 పింఛన్ ఇస్తామని కూటమి చెబితే.. వైసీపీ నేతలు 7వేల పింఛన్ కాదు ఉన్న పింఛన్ కు ఎసరు పెడతారని తప్పుడు రాతలు రాశారు. ఎన్డీఏ ప్రభుత్వం వస్తే ఇంటింటికి పింఛన్ రాదని నీలిమీడియాలో అబద్ధపు ప్రచారం చేశారు. చంద్రబాబు మాట ఇచ్చినట్లే రూ. 7000 పింఛన్ ను ఇంటింటికి తెచ్చి ఇచ్చి మాట నిలబెట్టుకున్నారు. ఉచిత ఇసుకపై తప్పుడు ప్రచారం మొదలెట్టారు. తప్పుడు రాతలు రాస్తున్నారు. సాక్షి తప్పుడు రాతలను ఖండించి నేడు ప్రజలే నిజం చెబుతున్నారు. ఎగుమతి ఛార్జీలు, బాట చార్జీలు మత్రమే పెట్టుకుని ఉచితంగా ఇసుకను కొనుగోలు చేస్తున్నామని. తల్లికి వందనం మీద ఎటువంటి విదివిధానాలు రూపొందించకముందే గగ్గోలు పెడుతూ విషం కక్కుతున్నారు. అందరికి అమ్మఒడి అని చెప్పి అమ్మలను పిల్లలను మోసం చేసింది వైసీపీనే. మే నెలలో వైసీపీ అధికారం చేపట్టాక.. అమ్మఒడిని ఎప్పుడు అమలు చేశారు? 2020 వరకు కూడా అమ్మఒడిని అమలు చేయని వైసీపీకి కూటమిని ప్రశ్నించే అధికారం లేదు.

అమ్మఒడి పేరుతో 15 వేలు అని ఒక్కరికి కూడా ఇవ్వలేక అందులో కోతలు పెట్టి మోసం చేసిన వైసీపీకి ఆపార్టీ నేతలకు తల్లికి వందనం గురించి మాట్లాడే అర్హత ఎక్కడిది? మళ్లీ తల్లికి వందనంకు మంగళం అంటూ రాతలు రాస్తున్నారు సిగ్గులేకుండా. వైసీపీ మాదిరిగా మా ప్రభుత్వంలో ఎగ్గొట్టాడాలు ఉండవు... ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తాం. మాట ఇస్తే ఆ మాటను నిలబెట్టుకునే ప్రభుత్వం ఎన్డీఏ ప్రభుత్వం. మాట ఇస్తే మాట తప్పి మడమ తిప్పే వ్యక్తి జగన్ రెడ్డి. ఒక్క వెయ్యి పెంచడానికి ఐదు సంవత్సారాలు తీసుకున్నారు.. మేము ఐదురోజుల్లోనే పెంచాం. ఇచ్చిన మాట ప్రకారం బకాయిలతో రూ. 7000 పింఛన్ ఇంటివద్దకే ఇచ్చాం, దివ్యాంగుల పింఛన్ ను అన్న మాట ప్రకారం ఆరు వేలకు పెంచాం. జగన్ రెడ్డి డీఎస్పీ, మెగా డీఎస్పీ అని ఐదేళ్లు దాన్ని పట్టించుకోకుండా నిరుద్యోగులను మోసం చేశారు. మీలా కాకుండా అన్న మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే ఐదు సంతకాలు పెట్టి 16 వేల పోస్టులతో మెగా డీఎస్సీతో పోస్టులను భర్తీ చేస్తున్నాం.ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టి, మరోసారి వైసీపీ అధికారంలోకి వస్తే ప్రైవేట్ ఆస్తులను కొల్లగొట్టాలనే మీ దుర్మార్గపు ఆలోచనలో భాగంగా వైసీపీ నేతలు తీసుకు వచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను అన్నమాట ప్రకారం రద్దు చేశాం. దాదాపు రూ. 40 వేల కోట్ల ఇసుకను ఐదేళ్లలో బొక్కారు... మేము ఉచితంగా ఇసుక ఇస్తామని చెప్పాం అన్నమాట ప్రకారం దాన్ని నిలబెట్టుకున్నాం. పనుల కోసం పరిసర ప్రాంతాలను నుండి పట్టనాలకు వచ్చే పేద బడుగు బలహీన వర్గాల కడుపు నింపడానికి పెట్టిన



అన్న క్యాంటీన్లను మీరు నాశనం చేశారు. రూ. 15 కే రోజంతా ఆకలి తీర్చేలా ఇచ్చిన మాటకు కట్టుబడి ఆగస్టు 15 నుండి రాష్ట్రంలో 183 అన్నా క్యాంటీన్లు ప్రారంభిస్తున్నాం. 14 లక్షల కోట్లు అప్పు పెట్టినప్పటికి ఖాజానాను మొత్తం ఊడ్చేసి ఖాళీగా ఉంచినప్పటికి కలెక్టర్ ఆఫీసుల దగ్గర నుండి విలువలైన భూములన్నీ తాకట్టు పెట్టినప్పటికి ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి నెరవేర్చుకుంటూ వస్తున్నాం.నేడు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు రాష్ట్రం కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తుంటే మీరు ఓర్వలేక విష ప్రచారం చేస్తున్నారు. గత ఐదు సంవత్సరాలు.. మీ మోసం, మీ దగాకు గతంలో వచ్చిన మూడంకెలలో ఒక అంకెను లేపేస్తే.. మొన్న మీకు డబుల్ డిజిట్ మాత్రమే వచ్చింది. ఇంకా అదే అసత్యాలు అదే అబద్దాలతో మీరు ముందుకు వెళ్లతే ఆ డబుల్ డిజిట్ లో నుండి ఇంకో అంకెపోయి సింగిల్ అంకెకు వస్తారు. మీ ఓటమి నుండి పాఠాలు నేర్చుకుని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి మెరుగైన సూచనాలు ఇవ్వాలి కాని ఇలాంటి అసత్య, అబద్ధపు ప్రచారాలు కొనసాగిస్తే మీరు చరిత్రలో మీగిలిపోవడం ఖాయం... జగన్ ను శాశ్వతంగా రాజకీయాలనుండి ప్రజలే దూరం చేస్తారు. జగన్ ఇప్పటికే రాజకీయాలకు అనర్హుడని ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చారు. పింఛన్ల పండుగు ఏవిధంగా నిర్వహించామో... ఉచిత ఇసుక ఇచ్చి ప్రజల ఆనందం చూశామో%ా% ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి ఆస్తులు కాపాడామో. అన్నా క్యాంటిన్ ఏర్పాటు చేసి పేదల కడుపులు నింపుతామో.. డీఎస్సీ ఇచ్చి నిరుద్యోగులకు భారోసా ఇచ్చామో ఆ మాదిరిగానే అన్న మాట ప్రకారం విదివిధానాలు రూపొందించి తల్లికి వందనం కూడా నిలబెట్టుకుని ప్రజల ఆశీసులు పొందుతాం.

మీ మాదిరి మా ప్రభుత్వంలో కొతలు, రద్దులు ఉండవు. సాక్షిని మీడియాలో భాగంగా చూడవలసిన అవసరంలేదు. సాక్షి పత్రిక చూసినా.. సాక్షి ఛానల్ చూసినా ఆరోగ్యానికి హానికరం. వైసీపీ నేతలు ప్రజల తిరస్కారానికి గురైయ్యారు. జగన్ రెడ్డి ఓడిపోతే చంద్రబాబు బూట్లు తుడుస్తానని ఒక మంత్రి అంటే, జగన్ రెడ్డి ఓడిపోతే మీసం గొరిగించుకుంటానని మరోక మంత్రి అన్నాడు, ఇంకో మంత్రి రాజకీయాలకు శాశ్వతంగా దూరంగా ఉంటనని చెప్పాడు వారు అన్న మాటలు గాలికొదిలేసి మళ్లీ మీడియా ముందుకు వచ్చి అసత్యాలు అబద్దాలు చెబుతున్నారు. అవినీతి పుట్టుకతో పుట్టిన సాక్షితో విష ప్రచారం చేస్తున్నారు. సాక్షి పత్రికపై తగిన చర్యలు తీసుకోకుంటే ప్రజాస్వామానికే విఘాతం కలిగించే అంశం అవుతుంది. తప్పుడు రాతలు, అసత్య ప్రచారం చేయకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. గత ప్రభుత్వంలా హెరాస్ మెంట్ ఉండదు... పనిస్మెంట్ మాత్రమే మా ప్రభుత్వంలో ఉంటుంది. భారతి రెడ్డి స్వయంగా చెప్పింది ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడి ఇస్తామని. అది వైసీపీ నేతలకు కనిపించలేదు. వైసీపీ నేతలు దాన్ని కప్పిపెట్టి సిగ్గులేకుండా తల్లికి వందనంపై మాట్లాడుతున్నారు. అధికారంలోకి వచ్చి నెల కూడా కాకుండానే తల్లికి వందనం పై దుష్ప్రచారం చేస్తున్నారు. వైసీపీ నేతలను, వైసీపీ తోక పత్రికను శాశ్వతంగా దూరంగా పెట్టకుంటే ప్రజాస్వామ్యానికే ముప్పు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
ఆదివారం 14 జూలై 2024

# ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తాం

## -రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించండి.
## -సర్వజన వైద్యశాల తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.




ఆంధ్ర ప్రగతి నంద్యాల, జులై 13:
ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వైద్య సిబ్బందిని ఆదేశించారు. శనివారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని పలు వార్డులను కలియతిరిగి రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలిస్తూ వైద్యాధికారులకు దిశా నిర్దేశం చేశారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ వైద్య సేవల నిమిత్తం ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించడంతో పాటు అత్యవసరమైన మందులను కూడా సరఫరా చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. యంసిహెచ్ బ్లాక్ లో రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరిష్కరించాల్సిన సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. హాస్పిటల్ లోని పలు వార్డులను తనిఖీ చేస్తూ సంబంధిత విభాగాల డాక్టర్లను అడిగి సమస్యలపై ఆరా తీశారు. తన స్థాయిలో పరిష్కరించాల్సిన సమస్యలపై నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ డాక్టర్లను సూచించారు. ఆక్సిజన్ సప్లై, ఓ.పి లో రోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, కూర్చునే ప్రదేశాలు, కల్పిస్తున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.
ఆసుపత్రిలోని ఎంసిహెచ్ బ్లాకు, క్యాజువాలిటీ, ఔట్ పేషంట్, ఇన్ పేషెంట్, లేబర్ రూమ్, ఎస్ఎన్సియు తదితర విభాగాలను పరిశీలిస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మార్వై, ఎక్సరే, సీటీ స్కాన్ లు రోజుకు ఎన్ని చేస్తారనే విషయంపై ఆరా తీసి రికార్డులను పరిశీలించారు.ఆసుపత్రి తనిఖీలో భాగంగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై పేషంట్స్ తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి లో ఆపరేషన్ కు అవసరమైన వైద్య పరికరాలను ఆస్పత్రి అభివృద్ధి నిధి నుండి కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ మెడికల్ సూపరిండెంట్ డా.వరప్రసాద్ ను ఆదేశించారు. ఆస్పత్రి అభివృద్ధి కమిటీకి సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసి పంపాలన్నారు. జిల్లా నలుమూలల నుండి డాక్టర్లపై ఎంతో నమ్మకంతో వచ్చే రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించి వారిని ఆదుకోవాలని డాక్టర్ల కు సూచించారు. ప్రభుత్వ సరోజన వైద్యశాలకు ప్రతిరోజు 1200 నుండి 1400 వరకు పేషెంట్లు రావడం జరుగుతుందని... తగినంత మేర సౌకర్యాలు లేవని సూపర్డెంట్ కలెక్టర్ కు నివేదించారు.వైద్యుల కొరత తక్కువగా ఉందని కార్డియాలజిస్ట్, సూపర్ స్పెషాలిటీ డాక్టర్ల కొరత ఉందని కలెక్టర్ కు వివరించారు. ఈ తనిఖీలో డిసిహెచ్ఎస్ డా. జఫరుల్లా, డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మహానందిలో చిరుత బంధించడానికి ఏర్పాట్లు



ఆంధ్ర ప్రగతి మహానంది జులై 13:
మహానంది క్షేత్రం చుట్టుపక్కల సంచరిస్తున్న చిరుతను బంధించడానికి ఏర్పాట్లు ముమ్మరం చేసినట్లు ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఏ కుమార్ నాయక్ మహానందిలో శనివారం పేర్కొన్నారు. చిరుత సంచరించిన ప్రాంతాలను ఆయన పరిశీలించారు .దాదాపు నెల రోజుల నుంచి మహానంది క్షేత్ర గోశాల ,ఈశ్వర్ నగర్ తదితర ప్రాంతాల్లో చిరుత సంచారం ఉండటమే కాక ఒక యువకుని పై గత కొన్ని రోజుల క్రితం దాడి చేయడం జరిగింది. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని చిరుతను బంధించడానికి ఏర్పాటు చేస్తున్నామని , భక్తులు మరియు స్థానికులు జాగ్రత్తలు పాటించాలని అటవీ ప్రాంతంలోకి వెళ్లకుండా ఆలయ అధికారులు చర్యలు తీసుకోవాలని సి సి ఎఫ్ ఏ కుమార్ నాయక్ సూచించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల డిఎఫ్ఓ అనురాగ్ మీనా రేంజర్ దినేష్ కుమార్ రెడ్డి డిఆర్ఓ హైమావతి ఆలయ ఏఈవో వెంకటేశ్వర్లు అటవీ శాఖ సిబ్బంది ప్రతాప్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కళకళలాడిన మహానంది క్షేత్రం



ఆంధ్ర ప్రగతి మహానంది, జూలై 13:
మహానంది క్షేత్రంలో శనివారం భక్తుల రద్దీతో కళకళలాడింది. వరుసగా రెండు రోజులు సెలవు దినాలు కావడంతో కావడంతో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన భక్తులే కాక, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన భక్తులు వేలాది సంఖ్యలో మహానందికి తరలివచ్చారు. తెల్లవారుజామునే భక్తులు కోనేరులలో పుణ్య స్థానాలు ఆచరించి, శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని, అభిషేకం, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించుకున్నారు. స్వామి అమ్మవార్ల దర్శనార్థం భక్తులు బారులు తీరారు.ఆలయ పరిసరాలు భక్తులతో సందడి నెలకొంది.

# ఆపద్బాంధవ సేవా సొసైటీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 13:
ఆపద్బాంధవ సేవా సొసైటీ ఆధ్వర్యంలో 13 మంది విద్యార్థులకు సుమారుగా 3 లక్షల 15 వేల రూపాయలు చెక్కుల పంపిణీ చేయడం జరిగినది.ముఖ్యఅతిథిగా రావూస్ విద్యాసంస్థల అధినేత శ్రీ అప్పారావు ముఖ్యఅతిథిగా ఈ యొక్క కార్యక్రమం జరిపించడం జరిగింది. ఈ సొసైటీ 2015 వ సంవత్సరంలో స్థాపించబడి నిరంతరాయంగా సుమారుగా 175 మంది విద్యార్థులను దత్తత తీసుకొని వారి చదువుకు అవసరమైన ఆర్థిక సహకారము సొసైటీ వారు అందిస్తున్నారు. ఈ విద్యార్థుల్లో చదువు ముగించుకుని ఉద్యోగం సంపాదించి వారికి ఎవరైతే ఈ యొక్క స్థానం కల్పించినారో అంటే సొసైటీకి వారు వంతు సహకారంగా మళ్లీ ఈ సొసైటీకి డొనేషన్ ఇస్తూ సంస్థకు తోడ్పడుతున్నార.ఇది ఒక నిరంతరమైన ప్రక్రియ ఎందుకంటే అవసర సమయంలో సొసైటీ వారికి అందించి మరల వాళ్ళు ఉన్నత స్థానంలోను కూర్చోపెట్టడానికే చాలా అవిరళ కృషి చేస్తూ ఉన్నది.ఈ సమావేశము సొసైటీ సభ్యులు మరియు విద్యార్థిని విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు 50 మంది పాల్గొని సభను జయప్రదం చేసినారని తెలుపుటకు సంతోషిస్తున్నాము. ఈ సమావేశము సొసైటీ ఉపాధ్యక్షులు శ్రీ బ బొగ్గరపు ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వయెలుకూరు సురేష్ కుమార్ మామిడి మధుసూదన్ మరియు మారం శేషయ్య బైసాని రమేష్ శ్రీరామ గణేష్ కుమార్ మామిడి శ్రీనివాసులు ఇతర సభ్యులు పాల్గొనడం జరిగినది.

# నూతన ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలి




ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 13:
రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతులకు ప్రకటించిన అన్నదాత సుఖీభవ నిధులు ప్రతి రైతుకు 20వేల రూపాయల పంట పెట్టుబడి తక్షణమే అందించాలని, ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయ్యి నెలరోజులు అయింది ప్రభుత్వం ఏర్పాటు అయి 30 రోజులు పూర్తయింది కావున రైతులకు తక్షణం రైతుల అకౌంట్లో నిధులు జమ చేసి ప్రభుత్వం హామీని అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు సహాయ కార్యదర్శిఎస్.బాబా ఫక్రుద్దీన్.రైతు సంఘం జిల్లా నాయకులు కే భాస్కర్ జిల్లా కార్యదర్శి జి సోమన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ..నంద్యాల జిల్లాలో దాదాపు ఒక లక్ష36 వేల మంది రైతుల కు పంట పెట్టుబడి సాయం అయిన అన్నదాత సుఖీభవ పథకం లబ్ధిదారులకు మేలు చేసేపథకం.నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తక్షణం నిధులు విడుదల చేయాలని, ఇప్పటికే పెన్షన్లు పెంచి నిరుద్యోగులకు డీఎస్సీ వంటి అనేక హామీలు అమలు చేశారు కానీ రైతులకు కూడా ఇచ్చిన హామీని తక్షణం అమలు అయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని కోరారు రాష్ట్ర ప్రభుత్వ వాటా 14 వేల రూపాయలు కేంద్ర ప్రభుత్వ వాటా 6000 రూపాయల రెండు కలిపి 20 వేల రూపాయలు ఇస్తామని ఎన్నికలలో హామీ ఇచ్చారని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వాము అధికారం లోకి రావాలని రైతులు ఎక్కువ సంఖ్యలో ప్రభుత్వానికి ఓట్లు వేసి గెలిపించారని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకొని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నిధులు మంజూరు చేసి అన్నదాతలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని పై నాయకులు కోరారు.

# మహానందిలో ఆలయ శుద్ధి కార్యక్రమం




ఆంధ్ర ప్రగతి మహానంది, జూలై 13:
మహానంది పుణ్యక్షేత్రంలో ఆదివారం ఆలయ శుద్ధి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ వేద పండితులు రవిశంకర అవధాని తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ..ఆలయ కార్యనిర్వహణాధికారి నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సుమారు 200మంది సేవకులు పాల్గొంటారని చెప్పారు.ముందుగా గణపతి పూజ,పుణ్యాహవాచనం పూజల అనంతరం వివిధ మూలికా,సుగంధ ద్రవ్యాలతో గర్భాలయం, అంతరాలయం ప్రాకారాలు, గోపురాలు,స్తంభాలు, మండపాలు ఇలా ప్రతి భాగాన్ని, శాస్త్రబద్ధంగా శుద్ధి చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో భక్తులు కుడా స్వచ్ఛందంగా పాల్గొనవచ్చు అని పేర్కొన్నారు.

# ఉపఎన్నికల్లో
## ఇండియా కూటమి హవా

**●13 ఉపఎన్నికల్లో 10 చోట్ల ఇండియా**

**●కూటమి, రెండుచోట్ల ఎన్డీయే గెలుపు**

ఆంధ్ర ప్రగతి అమరావతి జులై13:
దేశవ్యాప్తంగా జరిగిన 13 ఉప ఎన్నికల్లో 10 చోట్ల ఇండియా కూటమి, రెండుచోట్ల బీజేపీ, ఒకచోట స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. దేశవ్యాప్తంగా 7 రాష్ట్రాల్లోని 13 అసెంబ్లీ స్థానాలకు ఉపఎన్నికలు జరిగాయి. ఉపఎన్నికలు జరిగిన నాలుగు రాష్ట్రాల్లో ఇండియా కూటమి, మూడు రాష్ట్రాల్లో ఎన్డీయే కూటమి అధికారంలో ఉంది.పశ్చిమ బెంగాల్‌లో 4, హిమాచల్ ప్రదేశ్‌లో 3, ఉత్తరాఖండ్‌లో 2, పంజాబ్, బీహార్, తమిళనాడు, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో ఒక్కో స్థానంలో ఉప ఎన్నికలు జరిగాయి. హిమాచల్ ప్రదేశ్‌లో డెహ్రా, నలాగఢ్ స్థానాలను కాంగ్రెస్ గెలుచుకోగా, హమీర్‌పూర్ స్థానంలో బీజేపీ విజయం సాధించింది. మధ్యప్రదేశ్‌లోని అమరవారా నుంచి బీజేపీ అభ్యర్థి కమలేశ్ ప్రతాప్ షా విజయం సాధించారు. పంజాబ్‌లోని జలంధర్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ, తమిళనాడులోని విక్రవాండిలో డీఎంకే, ఉత్తరాఖండ్‌లోని బద్రీనాథ్, మంగ్లౌర్‌లలో కాంగ్రెస్ గెలుపొందింది. పశ్చిమ బెంగాల్‌లోని రాయ్‌గంజ్, రణఘాట్ సౌత్, బాగ్దా, మానిక్తలాలో తృణమూల్ కాంగ్రెస్ విజయం సాధించింది. బీహార్‌లోని రూపాలిలో స్వతంత్ర అభ్యర్థి గెలిచారు.

# చిన్నారివాసంతి హత్యను కు కారణమైన దోషులను కఠినంగా శిక్షించాలని

## సిపిఐ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 13:
నంద్యాల జిల్లా నందికొట్కూరు తాలూకా పగిడాల మండలం, ముచ్చు మర్రి గ్రామంలో చిన్నారి వాసంతి ని అత్యాచారం చేసి హత్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని సిపిఐ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద శనివారం రాత్రి కొవ్వతులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శిఎన్.రంగనాయుడు మాట్లాడుతూ చిన్నారి వాసంతి హత్య జరిగి వారం రోజులైనప్పటికీ ఇంతవరకు శవాన్ని గుర్తించకపోవడం దారుణమని ఇది పోలీసు వ్యవస్థకే సిగ్గుచేటు అన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి కలుగజేసుకున్నప్పటికీ ఇంతవరకు ఎలాంటి ఆచూకీ లేదని నిర్లక్ష్యం వహించిన సీఐని, పోలీసు సిబ్బందిని సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మైనర్ బాలిక వాసంతిని అత్యాచారం చేసి హత్య చేసి మల్యాల ఎత్తిపోతల కాలువలో పడవేసినట్లు మైనర్ బాలురే చెబుతుంటే ఇంతవరకు అమ్మాయి జాడ లేదన్నారు. ఎంపీ సొంత గ్రామంలో గంజాయి, మత్తు పదార్థాలు విచ్చలవిడిగా లభిస్తున్నాయని స్వయంగా కొందరు నాయకులు ఆరోపిస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. పోలీసులు హత్యపై రోజుకో కథలు చెబుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో మహిళలకు చిన్నారులకు రక్షణ కరువైందని వెంటనే హత్యకు గురైన వాసంతి ఆచూకీ కనిపెట్టాలని లేనట్లయితే సిపిఐ ఆధ్వర్యంలో ముచ్చుమర్రి గ్రామంలో ఆందోళన చేపడతామని రంగనాయుడు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్,. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. భాస్కర్ జిల్లా కార్యదర్శి ధనుంజయ్,, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షురాలుఎస్.మున్ని, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, సిపిఐ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు గోకారి.సిపిఐ నాయకులు ఎస్ ఖలీల్. చాంద్ భాషా. కరీముల్లా. మహబూబ్. తదితరులు పాల్గొన్నారు.

# సీమపై జగన్ పట్టు కోల్పోతున్నాడా..!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 13: రాయలసీమలో ప్రతిపక్ష వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు అయోమయంలో ఉన్నారు. నాయకులు ఆత్మరక్షణలో పడ్డారు. ఆ గట్టుపైకి దూకాలనుకునే వారికి ధైర్యం చెప్పే వారు లేరు.ప్రధాన నేతల పరిస్థితి కూడా దాదాపు అదేవిధంగా ఉంది. తమను తాము రక్షించుకునే స్థితిలో మాజీలు చాలా వరకు హైదరాబాద్కు పరిమితం అయ్యారని చెబుతున్నారు. దీంతో జంపింగ్ రాజాలను నిలువరించే స్థితిలో కూడా లేరు. కొందరికి అధికార టీడీపీ కూటమిలో కూడా ద్వారాలు తెరిచి లేవంటున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో వైఎస్ఆర్ సీపీ నేతల పరిస్థితి ఏమిటి? కొన్నిచోట్ల సొంత నిర్ణయాలు తీసుకున్న కూటమి నేతల వల్ల వర్గపోరు రగిలింది. ఇది కాస్తా, అధినేతలకు తలనొప్పిగా మారింది.



రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గత ఐదేళ్ల కాలంలో వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం బనాయించిన కేసులను తిరిగదోడుతున్నారు. గతంలో తమ పార్టీ శ్రేణులు, నాయకులపై వేధింపులు, దాడులకు పాల్పడిన వారిలో మంత్రులను కూడా వదలకుండా చట్టప్రకారం తీసుకుంటున్న చర్యలతో బెంబేలెత్తుతున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ద్వితీయశ్రేణి నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు ప్రత్యామ్నాయ మార్గాలు వెదుక్కుంటున్నారు.

అదికారంలో ఉండగా చక్రం తిప్పిన ఎమ్మెల్యేలు, మంత్రులు, వారి వెంట భుజాలెగరేసుకుని తిరిగిన నేతలు అడ్రస్ లేరు. బయటికి బయలు దేరాలంటే మంత్రులకు ధీలుగా ఎస్కార్ట్, కాన్వాయ్ వాడిన ఎమ్మెల్యేలు గడప దాటడం లేదు. వారి చడీచప్పుడు లేకుండా పోయింది. నెల్లూరు జిల్లా సర్వేపల్లి నుంచి పోటీ చేసి ఓడిన కాకాణి గోవర్ధనరెడ్డి మాత్రం ఫలితాలు వెలువడిన తరువాత కూడా జనం మధ్యలో ఉంటున్నారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై స్పందిస్తున్నారు. ఆయన మినహా మీసాలు మెలేసిన ఒక నేత కూడా రాయలసీమలో పార్టీ శ్రేణుల కోసం బయటికి వచ్చే సాహసం చేయడం లేదు. ఈ పరిస్థితుల్లో

రాయలసీమలోని చిత్తూరు జిల్లాలో చిత్తూరు, తిరుపతి నగర పాలక సంస్థలు, ఏడు మున్సిపాలిటీలు ఉన్నాయి. ఇప్పటికే చిత్తూరు కూటమి ఖాతాలో చేరింది. తిరుపతి దాదాపు అదే పరిస్థితి. మదనపల్లె మినహా మిగతావి వైఎస్ఆర్ సీపీ ఖాతా నుంచి జారిపోయే పరిస్థితి ఉంది. అనంతరం జిల్లాలో నగర కార్పొరేషన్ తో సహా

ఏడు మున్సిపాలిటీలు ఉన్నాయి. కర్నూలు జిల్లాలో ఒక కార్పొరేషన్ తోసహా ఏడు మున్సిపాలిటీలు, కడపలో నగర కార్పొరేషన్తో సహా ఏడు మున్సిపాలిటీలు ఉన్నాయి. వాటిలో నగర పాలక సంస్థలు టీడీపీ గుప్పిట్లోకి వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే, ఆరోపణలు లేని వారిని మాత్రమే తీసుకోవడం ద్వారా అవినీతికి పాల్పడిన వారి భరతం పట్టాలనే యోచనలో ఉన్నట్లు సమాచారం.

రాయలసీమలోని చిత్తూరు జిల్లా పుంగనూరు మున్సిపాలిటీ నుంచి గట్టు దూకే కార్యక్రమం ప్రారంభమైంది. అది మిగతా ప్రాంతాలకు కూడా విస్తరించింది.

చిత్తూరు జిల్లాలో పుంగనూరుకు చెందిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఏకఛత్రాధిపత్యంగా వ్యవహరించారు. స్థానిక మున్సిపాలిటీలో టీడీపీ నుంచి నామినేషన్లు కూడా దాఖలు చేయనివ్వని స్థితిలో పెద్దిరెడ్డి మద్దతుదారులు ఇష్టానురాజ్యంగా వ్యవహరించి, పుంగనూరు మున్సిపాలిటీని దక్కించుకున్నారు. ఇక్కడ 31 మంది కౌన్సిలర్లలో చైర్మన్ సహా 19 మంది కౌన్సిలర్లు వైఎస్ఆర్ సీపీకి గుడ్బై చెప్పారు. పుంగనూను టీడీపీ నియోజకవర్గ ఇన్ చార్జి చల్లా రామచంద్రారెడ్డి (చల్లా బాబు)ని రొంపిచర్లలోని ఆయన నివాసంలో కలిసి, టీడీపీలో చేరుతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.

## "వైఎస్ఆర్ సీపీలో పదవులు ఇచ్చారు. అధికారం మాత్రం ఇవ్వలేదు"

రాయలసీమలో ప్రధానంగా చిత్తూరు జిల్లాలో వైఎస్సార్ సీపీ ప్రధానంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డికి తగిలిన మొదటిదెబ్బ అనడంలో సందేహం లేదు. పెద్దిరెడ్డి, ఆయన కుమారుడు, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డిని సొంత ఊరిలో పాదం మోపనివ్వకుండా తిరగబడ్డారు. దీంతో ఆయన తమ వెంట తిరిగి తిరుగుబాటు చేసిన వారిని ఆయన నిలువరించలేని స్థితి కాదు కాదా. ధైర్యం చెప్పే అవకాశం కూడా లేకుండా చేశారు.అధికార టీడీపీలో చేరాలని తలచిన కుప్పం మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లకు చుక్కెదురైంది. కుప్పం నియోజకవర్గాన్నికూడా టార్గెట్ చేసిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి తన అనుచరులను మోహరించారు. కుప్పం మున్సిపాలిటీలో పాగా వేయించారు. ఇక్కడ 19 మంది వైఎస్ఆర్ సీపీ కౌన్సిలర్లను గెలిపించుకుని డాక్టర్ సుధీర్ ను చైర్మన్ చేశారు. టీడీపీ నుంచి ఆరుగురు కౌన్సిలర్లు విజయం సాధించారు. ఇందుకోసం ఎంఎల్సీ భరత్ కూడా తీవ్రంగా పని చేశారు.

2024 ఎన్నికల ఫలితాలతో వైఎస్ఆర్ సీపీ కంగుతిన్నారు. రాష్ట్రంలో టీడీపీ కూటమి ఏర్పడి, నెల తిరగకముందే పరిస్థితులు శరవేగంగా మారాయి. కుప్పం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ సహా ఏడుగురు కౌన్సిలర్లు టీడీపీలోకి జంప్ చేయడానికి సన్నాహాలు చేసుకున్నారు. ఈ విషయం తెలిసిన కుప్పం టీడీపీ నేతలు మండిపోయారు. అవేమి పట్టించుకోని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కౌన్సిలర్లతో కలిసి, గురువారం అమరావతికి వెళ్లారు. ఈ విషయం తెలిసిన కుప్పం మున్సిపల్ చైర్మన్ సుధీర్ ఆస్పత్రిపై దాడి చేశారని సమాచారం. కాగా, అమరావతికి వెళ్లిన సుధీర్ కు సీఎం ఎన్. చంద్రబాబు అపాయింట్ మెంట్ ఇవ్వకపోవడంతో తిరిగి వచ్చారు. పార్టీశ్రేణులకు అండగా నిలవాల్సిన ఎంఎల్సీ భరత్ హైదరాబాద్ కు పరిమితం అయ్యారని పార్టీ వర్గాల సమాచారం. అన్నీ ముందుండి నడిపిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సొంత ఊరికి వెళ్లలేని స్థితిలో కుప్పం వెపు ఏమి వెళతారు? దీంతో వారి వ్యవహారం అగమ్యగోచరంగా మారింది.

తిరుపతి నగర పాలక సంస్థలో కూడా వైఎస్ఆర్ సీపీ పరిస్థితి కూడా దాదాపు అలాగే ఉంది. ఎమ్మెల్యేగా పోటీ చేసిన భూమన అభినయరెడ్డి సార్వత్రిక ఫలితాల అనంతరం డిప్యూటీ మేయర్ పదవికి రాజీనామా చేశారు. ఆ తరువాత ఆయన ఎక్కడికో వెళ్లారని చెబుతున్నారు. ద్వితీయ శ్రేణి నేతలు కూడా చప్పుడు కాకుండా, ఉన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో నామినేషన్ల ప్రక్రియను అపహాస్యం చేశారని టీటీడీ, బీజేపీ నేతలు మండిపడ్డారు.

"నేను ప్రతిపాదించిన కౌన్సిలర్ అభ్యర్థి నామినేషన్ తిరస్కరించారు" అని బీజేపీ అధికార ప్రతినిధి జీ. భానుప్రకాశ్ రెడ్డి ఆరోపించారు. తన ప్రమేయం లేకుండానే సంతకం ఫోర్జరీ చేశారని కూడా ఆయన అలిపిరి పోలీస్ స్టేషన్ వద్ద అప్పట్లో ధర్నాకు కూడా దిగారు. కార్పొరేషన్లో 50 డివిజన్లలో 48 కైవసం చేసుకుంది. వారిలో చాలామంది జంపింగ్ కు సిద్ధంగా ఉన్నారని సమాచారం.

పలమనేరు ఎమ్మెల్యే ఎన్. అమరనాథరెడ్డి సిగ్నల్ ఇస్తే, మున్సిపల్ ముఖచిత్రం మారిపోతుందని చెబుతున్నారు. మంత్రి పదవి దక్కని స్థితిలో ఆయన స్తబ్దతగా ఉన్నారు.

నెల్లూరు నగర ఎస్టీ మహిళా మేయర్ స్రవంతి అధికార టీడీపీ పార్టీలో చేరడానికి రూరల్ ఎంఎల్ఏ కోటంరెడ్డి శ్రీధరరెడ్డిని బహిరంగంగా ప్రాధేయపడ్డారు. ఆమెను ప్రమోట్ చేసింది శ్రధరరెడ్డే. కానీ, ఆమె భర్త జయవర్ధన్ వ్యవహారం వివాదస్పదంగా మారడంతో పెండింగ్ లో ఉంచారు. మాజీ మంత్రి అనిల్ కుమార్ బాబాయ్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ వైఎస్ఆర్ సీపీ నుంచి విజయం సాధించినా, ఆయన శ్రీధరరెడ్డి వెంటే ఉండడంతో నెల్లూరు కార్పొరేషన్ పూర్తిగా టీడీపీ ఖాతాలో ఉన్నట్లే లెక్క.

అనంతపురం నగర కార్పొరేషన్ లోని 50 డివిజన్లలో వైఎస్ఆర్ సీపీ పట్టులో ఉన్నా, మేయర్ వాసిం పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కరరెడ్డి ఎన్నికల ముందు నుంచి తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. తాజా ఎన్నికల్లో ఎంఎల్ఏ అభ్యర్థిత్వం కోసం చేసిన ప్రయత్నాన్ని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ద్వారా అడ్డుకున్నారని ఆగ్రహంగా ఉన్న ఆయన, అనుచరులతో పక్కచూపులు చూస్తున్నట్లు సమాచారం. జిల్లాలోని పామిడి, తాడిపత్రి, గుంతకల్లు, కల్యాణదుర్గం, రాయదుర్గం మున్సిపాలిటీల పరిధిలో టీడీపీ ఎమ్మెల్యేలే గెలుపొందారు. దీంతో వారి ప్రాబల్యం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల పాలక మండళ్లు పార్టీ మారడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, కొందరికి చెక్ పెడుతున్నారు.

కర్నూలు నగరంతో పాటు, నందికొట్కూరులో అధికార కూటమిలో పార్టీ నేతలను చేర్చుకునే విషయంలో చిచ్చు రగిలింది. నందికొట్కూరు ఎస్సీ రిజర్వుడు అసెంబ్లీ స్థానం నుంచి జీ. జయసూర్య విజయం సాధించారు. రిజర్వు చేయకముందు బైరెడ్డి కుటుంబ పెత్తనం సాగేది. 2024 ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి కుమార్తె బైరెడ్డి శబరి ఎంపీగా విజయం సాధించారు. ఎన్నికల ముందు వరకు చక్రం తిప్పిన ఆయన అన్న కుమారుడు బైరెడ్డి సిద్ధార్థరెడ్డికి బ్రేక్ పడింది. ఆయనతో మెలిగిన, మున్సిపల్ చైర్మన్తో పాటు కౌన్సిలర్లను బైరెడ్డి రాజశేఖరరెడ్డి టీడీపీలోకి స్వాగతించడంతో ఎమ్మెల్యే జయసూర్య, పార్టీ ఇన్చార్జి మండుపోతున్నారు. "పార్టీలో బైరెడ్డి ఏ హోదా ఉంది." అని ఎమ్మెల్యే జయసూర్య, ఇన్చార్జి, మాండ్ర శివానందరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తండ్రితో సినిమా చెయ్యాలనుకుంటే, కొడుకుతో కుదిరిందా?

'అ!' చిత్రంతో డైరెక్టర్ గా ఇండస్ట్రీకి పరిచయమైన ప్రశాంత్ వర్మ.. కెరీర్ ప్రారంభం నుంచీ భిన్నమైన జోనర్స్ లో సినిమాలు చేస్తూ తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు. 'కల్కి' 'జాంబిరెడ్డి' చిత్రాలతో కమర్షియల్ సక్సెస్ సాధించిన టాలెంటెడ్ డైరెక్టర్.. 'హను-మాన్' మూవీతో సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ అందుకున్నారు. దీంతో ప్రశాంత్ పేరు ఒక్కసారిగా పాన్ ఇండియా వైడ్ గా మారుమోగిపోయింది. అతనితో వర్క్ చేయటానికి చాలా మంది హీరోలు ఆసక్తి కనబరిచారు. కానీ అగ్ర హీరోలందరూ ఇతర కమిట్ మెంట్స్ తో బిజీగా ఉండటంతో ప్రాజెక్ట్ లేట్ అవుతూ వచ్చింది. 'హనుమాన్' తర్వాత ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ లో భాగంగా 'జై హనుమాన్' చిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు. ప్రీ ప్రొడక్షన్ వర్క్ కూడా స్టార్ట్ చేసి షూటింగ్ కు వెళ్లడానికి అంతా రెడీ చేసుకున్నారు. కానీ హనుమంతుడి పాత్ర పోషించడానికి స్టార్ హీరో కావాలి. అందుకే రెగ్యులర్ షూటింగ్ కి వెళ్ళలేకపోయారు. అదే సమయంలో ప్రశాంత్ వర్మకు బాలీవుడ్ నుంచి పిలుపు రావడంతో.. రణవీర్ సింగ్ తో సినిమా చేయడానికి ప్రయత్నం చేశారు. రణవీర్ సింగ్ కు ప్రశాంత్ వర్మ చెప్పిన కథ నచ్చడంతో వెంటనే సెట్స్ మీదకు తీసుకెళ్ళాలని మేకర్స్ భావించారు. దీనికి 'రాక్షస్' అనే టైటిల్ పెట్టాలని అనుకున్నారు. అన్ని ఏర్పాట్లు చేసుకున్న తర్వాత, కొన్ని అనివార్య కారణాల వల్ల ఆ సినిమా ఆగిపోయింది. ఇలా దర్శకుడు తలపెట్టిన రెండు భారీ ప్రాజెక్టు లో ఒకటి క్యాన్సిల్ అయితే, మరొకటి హోల్డ్ లో పడింది. ఇలాంటి టైంలో నందమూరి మూడో తరం వారసుడిని హీరోగా పరిచయం చేసే అవకాశం అందుకున్నారు ప్రశాంత్ వర్మ. నందమూరి బాలకృష్ణ కుమారుడు మోక్షజ్ఞ ఎంట్రీ కోసం అభిమానులు చాలా ఏళ్లుగా ఎదురు చూస్తున్నారు. మంచి ముహూర్తాన తనయుడిని హీరోగా ఇంట్రడ్యూస్ చెయ్యాలని ఇన్నాళ్ళు వేచి ఉన్న బాలయ్య.. ఇప్పుడు మోక్షుని పరిచయం చేసే బాధ్యత ప్రశాంత్ వర్మకు అప్పగించినట్లు తెలుస్తోంది. ఇటీవలే స్క్రిప్ట్ లాక్ చేయబడింది. ఈ ఏడాదే సినిమా షూటింగ్ ప్రారంభించాలని భావిస్తున్నారు. ఆషాఢం, మూఢం వెళ్లిపోయిన తర్వాత ఈ ప్రాజెక్ట్ ను అఫిషియల్ గా అనౌన్స్ చేస్తారని టాక్ వినిపిస్తోంది. నిజానికి బాలకృష్ణతో సినిమా చేయడానికి ప్రశాంత్ వర్మ ప్రయత్నాలు చేస్తూ వచ్చారు. వీరిద్దరూ ఇంతకముందు 'అన్ స్టాపబుల్ విత్ ఎన్బీకె' టాక్ షో ప్రోమో కోసం కలిసి పని చేశారు. అప్పటి నుంచే వీరి కాంబోలో సినిమా కోసం డిస్కషన్ నడుస్తూ వచ్చింది. అయితే ఇప్పుడు బాలయ్య తన కుమారుడిని లాంచ్ చేయడానికి ప్రశాంత్ వర్మ లాంటి పాన్ ఇండియా డైరెక్టర్ కరెక్ట్ ఛాయిస్ అని భావించారట. దీనికి తగ్గట్టుగా స్క్రిప్ట్ కూడా కుదరడంతో ప్రాజెక్ట్ ను పట్టాలెక్కించడానికి రెడీ అయిపోయారంట. బాలకృష్ణ చిన్న కూతురు తేజస్విని.. ఓ టాప్ ప్రొడక్షన్ హౌస్ తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తుందని వార్తలు వస్తున్నాయి.


నందమూరి మోక్షజ్ఞ